ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 13.03.2024 సమయం: 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. కర్ణాటక నుండి తెలంగాణకు తాగునీటిని తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో కర్ణాటక ముఖ్యమంత్రిని కలు సుకోనున్నట్లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.
2. రాష్ట్రంలో ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను ఉచితంగా అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.
3. రానున్న కాలంలో ఎలక్ట్రానిక్స్, ఐటి రంగాలలో దేశ ప్రతిష్ట పెరగనుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లో జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక పరిజ్ఞాన ఇనిస్టిట్యూట్ - నీలిట్ ను ఈరోజు మంత్రి ప్రారంభించారు.
4. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈరోజు కొత్త ఢిల్లీలో ఆకాశవాణి వార్తలు, దూరదర్శన్ న్యూస్ కి చెందిన శబ్ద్ యాప్ ను ప్రారంభించారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కర్ణాటక నుండి తెలంగాణకు తాగునీటిని తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే కర్ణాటక ముఖ్యమంత్రిని కలు సుకోనున్నట్లు రాష్ట్ర రోడ్లు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఆయన నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా , విద్యుత్ సరఫరాలపై వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు , మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. ఈ

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వర్షాలు లేక నీటిఎద్దడ ఏర్పడినందున వచ్చే 3 నెలల పాటు ఇప్పుడు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తాగునీటి సరఫరా విషయంలో నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని , ఎన్ని ట్యాంకర్లు అవసరమైనా ప్రభుత్వం తెప్పిస్తుందని , అదే సమయంలో తాగునీటిని వృధా చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు.

పిటిసి, నల్లగొండ జిల్లా

పెద్దపల్లి జిల్లా

రాష్ట్రంలోని ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా రామగుండం లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సింగరేణి నిధులు 142 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించే 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ , రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను సైతం ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ విద్య , వైద్యం రంగంలో అగ్ర భాగాన ఉండేవిధంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఐటి శాఖ మంత్రి చెప్పారు.

పిటిసి, కరీంనగర్

**NIELIT:**

సికింద్రాబాద్ జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక పరిజ్ఞాన ఇనిస్టిట్యూట్ - నీలిట్ ను కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. రానున్న కాలంలో ఎలక్ట్రానిక్స్, ఐటి రంగాలపై మన దేశం మరింత పట్టు సాధిస్తుందని

చెప్పారు. హైదరాబాద్ లోని నీలిట్ సెంటర్ యువకుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యాలు, శిక్షణ పొందేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ కేంద్రాలను మంజూరు చేసిన నెల రోజులలోనే సికింద్రాబాద్, తిరుపతి లో ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం యువతకు ఉత్తమ అవకాశాలను కల్పిస్తోందని చెప్పారు. రానున్న విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభమవుతాయని, వచ్చే మూడేళ్లలో 5 వేల మంది యువత శిక్షణ పొందుతారని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

**PN**

SURYAPET....

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న రెడ్ల కుంట , ఉత్తం పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు ఉప ముఖ్యమంత్రి భ ట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 52 కోట్ల రూపాయలతో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా శాంతినగర్, రెడ్ల కుంట్ల గ్రామాల్లో పదివేల ఎకరాలలో పంట సాగు చేసే అవకాశం ఉందనీ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3 ,500 మంది నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందివ్వనున్నట్టు తెలిపారు.

స్ట్రింగర్, సూర్యాపేట

**COAL-PM GATI SHAKTI**

కొత్త ఢిల్లీలో ఈరోజు బొగ్గు రంగ పిఎం గతి శక్తి జాతీయ బృహత్ ప్రణాళికను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆవిష్కరించారు. పిఎం గతిశక్తి కేంద్రీకృత పోర్టల్ కు చెందిన మంత్రిత్వ శాఖ పేజిలో అందుబాటులో ఉన్న భూ పొరల ద్వారా బొగ్గు రంగానికి సంబంధించిన లోతైన సమాచారం తెలుసుకోవడం ఈ బృహత్ ప్రణాళిక ఉద్దేశ్యంగా ఉంది.

**NSD**

**TG:**

రాష్ట్రంలో కొత్త గా రిజిస్ట్రేషన్ చేయించుకునే వాహనాల మార్క్ ను ఇక నుంచి TS బదులుగా TG గా మార్చనున్నారు. ఈ మేరకు కేంద్ర రహదారి, రవాణా శాఖ తాజాగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 41(6వ నిబంధన కింద ఉన్న అధికారాలను ఉపయోగించి.. 1989 జూన్ 12న అప్పటి ఉపరితల రవాణా శాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో ఈ మార్పు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మార్పు నిన్నటి నుంచి వెంటనే అమలులోకి వచ్చిందని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కార్యాలయం ఒక ప్రకటలో తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మార్పు చర్య తీసుకున్నారు.

**PN**

జనగామలో పీఎం సూరజ్ పోర్టల్ ప్రారంభం

జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు పీఎం సూరజ్ పోర్టల్ ను ప్రధానమంత్రి నరేంద్ర మో దీ దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేష్ కుమార్ హాజరయ్యారు. అ ణగారిన వర్గాల సంక్షేమం కోసం సామాజిక అభ్యున్నతి, ప్రజా సంక్షేమం ( పీఎం సూరజ్ )పేరిట ఉన్న పోర్టల్ ద్వారా అట్టడుగు వర్గాల మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయడం జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమో దీ ఈ సందర్భంగా చెప్పారని కలెక్టర్ తెలిపారు.

పిటిసి, జనగామ జిల్లా

**IFTAR:**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఎల్లుండి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇస్తారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు నాథే షరీఫ్, కిరాత్ ప్రారంభమవుతాయని, ఆరున్నరకు ఇఫ్తార్ ప్రారంభమవుతతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

PN

**THAKUR**

కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈ రోజు కొత్త ఢిల్లీలో ఆకాశవాణి వార్తలు, దూరదర్శన్ న్యూస్ కి చెందిన పునరుద్ధరించిన వెబ్‌సైట్‌లను ప్రారంభించారు. AIR యాప్‌లో పునరుద్ధరించబడిన వార్తలను సమాచార వ్యాప్తి కోసం ఉద్దేశించిన 'శబ్ద్' ప్రసార భారతి షేర్డ్ ఆడియో-విజువల్స్ ను కూడా అనురాగ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆకాశవాణి, దూరదర్శన్ లు ఎన్నో ఏళ్లుగా తమ నెట్ వర్క్ సేవల ద్వారా స్థానిక భాషలను ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు వివిధ భాషల్లో వీడియోలు, ఆడియోలు, ఫోటోలు, సారాంశం, మొదలైన వాటిని వార్తా సంస్థలకు అందించడానికి ప్రసారభారతి సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదొక విప్లవాత్మక ముందడుగని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, తదితరులు పాల్గొన్నారు.

NSD

**GST:**

హైదరాబాద్ హైటెక్ సిటిలో కొత్త జీఎస్టీ సిబ్బంది నివాస సముదాయానికి, హైదరాబాద్ జోన్ సిజిఎస్టీ, కస్టమ్స్ భవన నిర్మాణానికి కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా దృశ్య మాధ్యమం ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో ఒక కార్యాలయ బహుళ అంతస్థుల భవనం, నివాసానికి ఉద్దేశించిన బహళ అంతస్థుల భవనం ఉంటాయి. హైదరాబాద్ లో అద్దె భవనంలో ఉంటున్న చాలా వరకు సిజీఎస్టీ కార్యాలయాలకు ఈ కొత్త జీఎస్టి భవనంలో స్థలం కేటాయిస్తారు. ఈ కొత్త భవనంలో అతిపెద్ద జీఎస్టీ సువిధా కేంద్రం, ఆధునిక కళ సంతరించుకున్న ఆడిటోరియం ఉంటాయి.

**PN**

**GSI:**

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా భారత భూ విజ్ఞాన సంస్థ జిఎస్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పాండవులగుట్ట వద్ద భూ వారసత్వ నడక నిర్వహించింది. ఈ కార్యక్రమానికి

జిల్లా కలెక్టర్ బవేశ్ మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పాండవులగుట్టను కేంద్రం ఏకైక భూ వారసత్వ ప్రదేశంగా ప్రకటించడం జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అంటూ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, తదితరులు పాల్గొన్నారు.

**PN**

**YOGA MAHOSTAV:**
కొత్త అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు వంద రోజుల కౌంట్ డౌన్ సందర్భంగా కేంద్ర ఆయూష్ వైద్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కొటేచా ఈరోజు యోగా మహోత్సవ 2024 కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కొటేచా మాట్లాడుతూ... గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 23 కోట్ల మంది పాల్గొన్నారని అన్నారు. ఈ సంవత్సరం 30 కోట్ల మందికి పైగా పాల్గొనవచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. వైద్య రంగంలో యోగా కూడా ఒక ముఖ్యమైన భూమిక పోషిస్తుందని, జాతీయ వైద్య కమీషన్ ఎంబిఎస్ఎస్ పాఠ్య ప్రాణాళికలో యోగాను చేర్చిందనిని ఆయన తెలిపారు.

**NSD**

**NHAI-FASTING:**
పేటిఎం ఫాస్ట్ టాగ్ వినియోగదారులు ఈనెల 15 లోగా మరో బ్యాంకు ఫాస్ట్ టాగ్ కు మారాలని జాతీయ రహదారుల సాధికార సంస్థ సూచించింది. జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నప్పుడు పెనాల్టీలు డబుల్ ఫీజ్ చెల్లింపులను నివారించడానికి ఈ చర్య దోహదపడుతుందని కేంద్ర రోడ్డు, రవాణ, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 13th MARCH, 2024**
**SDP : HR**
**PAGE NO: 01**

**GST:** Union Revenue Secretary Sanjay Malhotra today virtually laid the foundation stone for the New GST Bhawan and Residential Quarters for officers